ANDHRA JYOTHI
7 MAY 2020

## నిబంధనలు పాటించాలి: యానాం పరిపాలనాధికారి శివరాజ్‌మీనా

యానాం, మే 9: యానాంలో షాపులన్నీ తెరుచుకున్నాయని, ప్రతి షాపులో శానిటైజర్లు అందుబాటులో ఉంచాలని, భౌతిక దూరం పాటించి విక్రయాలు జరపాలని పరిపాలనాధికారి శివరాజ్‌మీనా సూచించారు. ప్రతిఒక్కరూ ఆరోగ్యసేతు యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు. యానాం శివారు సావిత్రినగర్, గిరియాంపేట, దరియాలతిప్ప, దోమ్మేటిపేట, ఫరంపేటనుంచి వచ్చే వారికోసం కురసాంపేట చెక్‌పోస్టును గురువారం నుంచి తెరుస్తామన్నారు. ప్రతిఒక్కరూ గుర్తింపు కార్డు తీసుకురావాలన్నారు. ఇతర ప్రాంతాలనుంచి వచ్చిన 38మంది యానాం వాసులను క్వారంటైన్‌కు పంపామన్నారు.

PRAJA SAKTHI
7 MAY 2020

యానాం : జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో గూడ్స్ ఆటో కార్మికులకు నిత్యావసర వస్తువుల కిట్లు పంపిణీ చేసినట్టు వేదిక కార్యదర్శి కెవివి.సత్యనారాయణ తెలిపారు. 30 మంది ఆటో కార్మికులకు తన మాతృమూర్తి కోటిపల్లి భాగ్యవతి జ్ఞాపకార్థం వీటిని అందించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో కవి దాట్ల దేవదానం రాజు, జెవివి నేత ఆనాల వీరభద్రరావు, కోటిపల్లి కష్ణవేణి, సిఐటియు నాయకులు దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.